www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -79 బుధవారం 18 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 600 ఫోన్ల ట్యాప్

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు



హైదరాబాద్,**జూన్ 17 ప్రజావినికిడి,** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. మిగతాది 2లో...

# ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ



- ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయంపై ఇరాన్ బాంబు దాడి
- గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌పైనా క్షిపణి ప్రయోగం
- మధ్యవర్తుల ద్వారా చర్చలకు సిద్ధమంటూనే దాడులు కొనసాగిస్తున్న ఇరాన్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కెనడా పర్యటన అర్ధాంతరంగా ముగింపు




వాషింగ్టన్: **జూన్ 17 ప్రజావినికిడి,**
ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య మొదలైన ఘర్షణలు ఐదోరోజుకు చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం హుటా హుటిన కెనడా నుంచి వాషింగ్టన్ తిరిగి వచ్చారు. జీ-7 సదస్సుకు హాజర య్యేందుకు కెనడా వెల్లిన ట్రంప్ తన పర్యటనను కుదించుకొని ఒక రోజు ముందే స్వదేశానికి చేరుకున్నారు. మిగతాది 2లో...



# ఫోన్ ఇవ్వాల్సిన అవసరం లేదు

**కెటిఆర్‌కు న్యాయవాదుల సలహా**
**కోర్టు తీర్పు లేకుండా విచారణకు వ్యక్తిగత ఫోన్లు ఇవ్వాల్సినఅవసరం లేదని స్పష్టీకరణ**
**ఈకార్ రేసు ప్రభుత్వంనిర్వహించిన కార్యక్రమం**
**ఫోన్లు అడిగే హక్కు ఎసిబికి లేదని తేల్చిన లాయర్లు**

హైదరాబాద్:**జూన్ 17 ప్రజావినికిడి,**
ఫార్ములా ఈ విచారణ సందర్భంగా ఎసి బికి కెటిఆర్ మొబైల్ ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్ ఇవ్వాలన్న అంశంపై ఆయ న న్యాయవాదులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం న డుస్తున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్ర మానికి సంబంధించినదని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికార యంత్రాంగం ద్వారా సాగిందని కెటిఆర్ న్యాయవాదులు ప్రాథమికంగా పేర్కొన్నారు. మిగతాది 2లో...

# గోదావరి-బనకచర్ల వివాదం నేడు అఖిలపక్షం

**కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు గౌరవ అతిథులుగా ఆహ్వానం**
**కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీలందరికీ లేఖలు, ఫోన్లు చేసిన ప్రభుత్వం**
**ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన**



హైదరాబాద్**జూన్ 17 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అనుసరించాల్సిన తదుపరి వ్యూహంపై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం నేడు సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మిగతాది 2లో...

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల



## ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్

2లో

# మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**

ఖమ్మం,**జూన్ 17 ప్రజావినికిడి,** తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.



# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

**పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు**
**డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం**
**-భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం**
**సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు**



5లో.

# నాలుగుచోట్ల ఆధునికగోశాలలు

**వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, పశు సంవర్ధక వర్సిటీలో అత్యాధునిక గోశాలల నిర్మాణం**
**గోరక్షణకు సమగ్ర పాలసీ**
**అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ**
**కమిటీ సభ్యులుగా సబ్యసాచి ఘోష్, శైలజారామయ్యర్, రఘునందన్‌రావు**
**సమీక్షాసమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి**



2లో

# 600 ఫోన్ల ట్యాప్

(మొదటి పేజి తరువాయి)

ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళు ంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

### గోదావరి-బనకచర్ల వివాదం

# అన్ని పార్టీల ఎంపీలతో నేడు సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కీలక భేటీకి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఆహ్వానాలు పంపామని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల ఎంపీలకు వ్యక్తిగతంగా ఫోన్లు చేసి సమావేశానికి రావాల్సిందిగా కోరినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రైబ్యునల్ తీర్పులకు, చట్టాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోంది. ఈ విషయంపై మేము ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యంతరాలను తెలియజేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కూడా కేంద్రానికి లేఖలు రాశాం. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజల నీటి హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించాం" అని తెలిపారు.

ప్రస్తుతం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. "ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకుగాను ఎంపీలందరి అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించాం. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ

(మొదటి పేజి తరువాయి)

'మధ్యప్రాచ్యంలో జరుగు తున్న పరిణామాల దృష్ట్యా ప్రపంచ నేతల సమావేశం నుంచి ట్రంప్ తిరిగి వచ్చారు' అని శ్వేతసౌధం తెలిపింది. అధ్యక్ష భవనంలోని సిట్యుయేషన్ గదిలో సిద్ధంగా ఉండాలని ట్రంప్ తన జాతీయ భద్రతా బృందాన్ని ఆదేశించారంటూ వార్తలు వచ్చాయి. సంక్షోభాల సమయంలో అమెరికా ఇంటెలిజెన్స్, జాతీయ భద్రతా బృందం ఈ గదిలో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుంది. 'కెనడా నుంచి నేను వాషింగ్టన్‌కు తిరిగి రావడానికి, కాల్పుల విరమణకు ఏం సంబంధం లేదు. దాని కంటే పెద్ద పనే ఉంది. వేచి చూడండి' అని ట్రంప్ విలేకరులను ఊరిస్తూ చెప్పారు. ఇదిలావుండగా కెనడాలో ట్రంప్ ఇరాన్ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెడుతూ 'అణు ఒప్పందంపై సంతకం చేయాలని నేను ఇరాన్‌కు చెప్పాను. వారు చేసి ఉండాల్సింది. కానీ చేయలేదు. సిగ్గుచేటు. ప్రాణనష్టం జరిగింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. అంతా అయిపోయిందని నేను అంటున్నాను. ప్రతి ఒక్కరూ టెహరాన్‌ను ఖాళీ చేయాలి' అని హెచ్చరించారు.

**కాల్పుల విరమణ ప్రతిపాదనకు 'నో'**

ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలను ట్రంప్ పరిశీలిస్తున్నారని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. ముందుగా కాల్పుల విరమణ పాటించి, ఆ తర్వాత రెండు దేశాలు చర్చలు ప్రారంభించాలని ఆయన సూచించారు. అయితే కాల్పుల విరమణ ప్రతిపాదనను ట్రంప్ తోసిపుచ్చారు. మాక్రాన్‌పై ఆయన మండిపడుతూ 'నేను కాల్పుల విరమణ కోసం కృషి చేసేందుకే జీ-7 సదస్సును వీడి వాషింగ్టన్ డీసీ వెళ్లానని మాక్రాన్ పొరబాటుగా చెప్పారు. అది తప్పు. నేను వాషింగ్టన్ ఎందుకు వచ్చానో ఆయనకు తెలియదు' అని అన్నారు. కాగా ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను నివారించాలంటూ జీ-7 దేశాల అధినేతలు రూపొందించే ముసాయిదా ప్రకటనపై ట్రంప్ సంతకం చేయబోరని అమెరికా అధికారి ఒకరు సోమవారం నాడే చెప్పారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ టెహ్రాన్‌తో అణు ఒప్పందం కుదుర్చు కోవాలని ట్రంప్ భావిస్తున్నారని అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సేథ్ తెలిపారు. మధ్యప్రాచ్యానికి అదనపు దళాలను తరలిస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ సోమవారమే ఆగేయాసికాకు బయలు దేరింది. ఇజ్రాయిల్ సైనిక చర్యలో అమెరికా భాగస్వామి అవుతుందా కాదా అనే విషయంపై ట్రంప్ ఏమీ మాట్లాడడం లేదు.

# నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

/హైదరాబాద్:**జూన్ 17 ప్రజావినికిడి,**

నైరుతి రుతుపవనాలు వేగంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్ర వెల్లడించింది. బుధవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రద్రా కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్క ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ ఒడిశా వద్ద ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. హైదరాబాద్ సహ ఇతర జిల్లాల్లో సైతం మేఘావృతమైన వాతావరణం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# ఫోన్ ఇవ్వాల్సిన అవసరం లేదు

(మొదటి పేజి తరువాయి)

ఎసిబి ఆదేశాలపై మంగళ వారం కెటిఆర్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కెటిఆర్ ఫార్ములా ఈ కేసుకు సంబంధించిన న్యాయ పర మైన అంశాలను చర్చించారు. కెటిఆర్‌తో సమావేశం అనంతరం న్యాయ వాదులు ఫార్ములా ఈ కేసుకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. ఫార్ములా ఈ వ్యవహారంలో కెటిఆర్ వ్యక్తిగతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారని న్యాయవాదులు తెలిపారు. ఫార్ములా ఈ కేసు అనేది ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించి కాదు అని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలతో పాటు ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, జరిగిన ప్రతి నగదు లావాదేవీ అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగినప్పుడు, అప్పట్లో మంత్రిగా ఉన్న కెటిఆర్ వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఎసిబికి లేదని చెప్పారు. ఇవన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమయంలో కేవలం రాజకీయ వేధింపుల కోణంలో మొబైల్ ఫోన్ అడగడం వెనుక న్యాయసమ్మతమైన కారణాలు ఏమీ లేవు అని న్యాయవాదులు పేర్కొన్నారు.

కోర్టు తీర్పు లేకుండా వ్యక్తిగత ఫోన్లను ఇవ్వాల్సిన అవసరం లేదు

విచారణ సంస్థలు ఒక పౌరుడి నుండి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే పౌరునిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చాయని న్యాయవాదులు గుర్తు చేశారు. పైగా, వ్యక్తిగతంగా వాడే ఫోన్లను ఎలాంటి కోర్టు తీర్పు లేకుండా, వాటితో నేరుగా ఆరోపణల సంబంధం లేనప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అంతేకాక, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ఐటీ చట్టం ప్రకారం, ప్రైవసీ హక్కులకు విఘాతం కలిగించేలా ఉంటుందని తెలిపారు. ఈ చట్టాల ప్రకారం కేవలం కోర్టు తీర్పు ఉన్నప్పుడు మాత్రమే విచారణ సంస్థలు మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ లాంటి వ్యక్తిగత డివైసులు అడగవచ్చని వివరించారు. ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవని పేర్కొన్నారు. ఎటువంటి నిధుల దుర్వినియోగం లేకుండా, స్కాం లేని పరిస్థితిలో ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోందని స్పష్టంగా పేర్కొన్నారు.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

## ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

అమరావతి**జూన్ 17 ప్రజావినికిడి,**

గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళు ్లగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

/హైదరాబాద్:**జూన్ 17 ప్రజావినికిడి,**

రాష్ట్రంలోగో సం రక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సిఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్య ర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రా వులతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. రా ష్ట్రంలో గో సంరక్షణపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష ని ర్వహించారు. మన సంస్కృతీలో గోవులకు ఉ న్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని, స్థ లాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృ త్యువాత పడుతున్నాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నా లుగు ప్రదేశాల్లో ఆధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు.



ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వే ములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ వి శ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పిం చే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సిఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సిఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సిఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సిఎంకు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డీ జీ..నాకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వండి: రాజాసింగ్

/హైదరాబాద్:**జూన్ 17 ప్రజావినికిడి,**



ఏదో ఒక వివాదాస్పద ప్రకటన చేస్తూ వార్తల్లో నిలిచే గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆకస్మికంగా చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా సమావేశమయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని, కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నట్లు రాజాసింగ్ మంగళవారం తెలిపారు. వ్యక్తిగతంగా కలిసేందుకు సమయం ఇవ్వాలని రాజాసింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎక్కడ, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియజేస్తే, తానే అక్కడికే వచ్చి కలుస్తానని, అందుకు తనకు సమయం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా రాజాసింగ్ సానుకూల ధృక్పథంతో మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి బీజేపీ అవసరమని అన్నారు. ఈ సమయంలో వ్యక్తిగత విషయాలు పక్కన బెట్టి పార్టీలో అంతా ఐక్యంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అందరూ సమష్టిగా పనిచేస్తేనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో గత కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులపై పరోక్షంగా విమర్శలు గుప్పించి ఒక్కసారిగా కిషన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఎవరూ ఊహించని రీతిలో కోరడం ప్రస్తుతం ఆ పార్టీ నాయకుల్లో చర్చ సాగుతోంది. అయితే ఇలా మీడియా ద్వారా కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడంపై ఆయన ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# బిజెపితోనే సామాజిక న్యాయం
# నరేంద్ర మోడీ పేదల పక్షపాతి

**అన్ని రంగాల్లో ఘనమైన అభివృద్ధి, ప్రపంచ నలుమూలల వ్యాపిస్తున్న భారత కీర్తి..**
**గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్..**
**షాద్ నగర్ లో గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశం విజయవంతం**
**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ గౌడ్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిజెపి గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ గిరిజన మోర్చా ఇన్చార్జి మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్,బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,రవి నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అవినీతిరహిత సుపరిపాలన భారతదేశానికి స్వర్ణ యుగం అని,ఈ దేశ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని అన్నారు.నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అని దీనికిగాను అంత్యోదయ స్ఫూర్తితో పేదలకు ఉజ్వల పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని,స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ల నిర్మాణం చేశామని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం అనేక కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని, పేదలకు ప్రతినెల ఉచిత బియ్యం ఇస్తున్నామని, రైతుల సంక్షేమం కోసం కిసాన్ సమ్మాన్ నిధి,ఫసల్ బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని,బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటుతుందని, కార్యకర్తలు అందరూ గ్రామాలలో నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలు గడపగడపకు చేర్చాలని,బూత్ స్థాయిలో పార్టీ పటిష్టమైతేనే, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు శోభాయమానమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా నాయకులు లష్కర్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్,రాజు నాయక్,శివ నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, లింగం నాయక్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు హరి భూషణ్,అప్పోజు విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప,చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, మహేందర్ రెడ్డి,ఏదిర రాజు,శ్యామ్ సుందర్ రెడ్డి,శివారెడ్డి,మిద్దె గణేష్,బాల్రెడ్డి, నరేందర్ రెడ్డి,అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రజక.. నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు
# ఉచిత కరెంట్ బిల్లును ప్రభుత్వమే కట్టాలి..



**ప్రజావినికిడి, (ముషిరాబాద్):**
కాంగ్రేస్ ప్రభుత్వం మెనిఫెస్టోలు ప్రకటించిన ప్రకారం రజకులు,నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్ బిల్లును ప్రభుత్వమే కట్టాలని తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఫైళ్ల ఆశయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైళ్ల ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టలో ప్రకటించిన ప్రకారం రజక,నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్ ఇస్తానని ఇప్పుడు మాట దాటి వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఇప్పుడు కరెంట్ బిల్లులు ఎక్కువ రావడంతో ప్రభుత్వం తప్పించుకోవడం ఎంత వరకు న్యాయమన్నారు. మేము గొంతమ్మ కోరికలు కోరుకోలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని అడుగుతున్నామని అన్నారు. ముఖ్యంగా రజకులకు,నాయి బ్రాహ్మణులకు పెండింగులో ఉన్న ఉచిత కరెంటు బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.జీఓ 94 ప్రకారం మున్సిపల్ పట్టణాల్లో మంజూరైన 141 మాడ్రన్ దోభీ ఘాట్లు నిర్వించాలి. నవీన లాండ్రీ షాపులు, సెలూన్స్‌కు రూ.10లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలి. విద్యుత్ పథకం క్యాటగిరి ఎల్2 నుండి ఎల్4కు మార్చాలి. ప్రత్యేక చట్టం చేయాలి. 5లక్షల బీమా పథకం ఏర్పాటు చేయాలి. రాజీవ్ యువ వికాస పథకం రజక, నాయి బ్రాహ్మణ యువకులకు ఇవ్వాలి.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సేవా వృత్తి దారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. 50 ఏండ్లు నిండిన వృత్తదారులందరికీ ఆసరా పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలి. రజక,నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌కు పాలక వర్గంకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరాం, శాసన మండలి సభ్యులు దాసోజు శ్రవణ్,అరుణోదయం విమలక్క,రంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రాంగారెడ్డి విచ్చేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో క్షౌర వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు ప్రసానం విష్ణు, నాయకులు వేముభిక్షం, రజక సంఘం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ.నరేష్, జనగామ జిల్లా రాష్ట్ర అధ్యక్షులు బాల క్రిష్ణ, మండల కార్యదర్శి ఏదునూరి మీదార్, గోపాల్,జ్యోతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న మణికొండ ముష్కిన్ చెరువును పరిశీలించిన
## మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ..





**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 17,**
రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ పరిధి లోని ముష్కిన్ చెరువు ఒకప్పుడు సర్వే నెంబర్ 376,255, 257,258,259,260 ల ప్రకారం 52 ఎకరాలు ఉండవలసిన చెరువు అన్యక్రాంతమై 12 ఎకరాలకు కుదించుకు పోయిందనీ స్థానికులు తెలియ చేశారు.
హైడ్రా,హెచ్.ఎం.డి.ఏ వారు చేపట్టిన ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులను మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్,బొడ్డు శ్రీధర్,షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, జై రామ్,సుమనళిని, బాబురావు,కందడ ప్రవీణ్ కుమార్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి తది తరులు పరిశీలించారు.ఈ విషయమై మూడు నెలల క్రితం పర్యటించి నప్పుడు ముష్కిన్ చెరువును కాపాడాలని దీన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటక ప్రాంతంగా అందుబాటు లోకి తీసుకు రావాలని కోరారు.ప్రస్తుతము సర్వే నెంబర్ 259 లో ముష్కిన్ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ బండు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారని, ఈ బండ్ కడుతున్న కారణంగా సహజ నీటి ప్రవాహానికి అడ్డుకట్టగా మారే ప్రమాదం ఉందని అన్నారు.ఇకపోతే ఈ బండ్ ఆనుకొని వర్షపు నీరు పారడానికి కాలువ తవ్వుతున్న దృశ్యాలు కనపడ్డాయి. ఈ కాలువ ద్వారా వర్షపునీరు కన్నా రాబోయే కాలంలో ఆ పక్కనే చిన్న మురికి కాలువ ద్వారా ప్రవహిస్తున్న మురుగు నీరు పొంగి ఈ కాలువలో ప్రవేశించి రాబోయే కాలం ముష్కిన్ చెరువు మొత్తం మురుగు నీరు నిండే అవకాశం ఉంది. చుట్టు పక్కల నుంచి ప్రవహించే మురుగు నీరుకి సరియైన వ్యవస్థ నిర్మించకుండా వదిలేస్తే ఆ మురుగు నీరు మొత్తం ముష్టి చెరువును ముంచెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.భవిష్యత్తు తరాల కోసం చెరువును కాపాడాలని ఆయన కోరారు.ఇకపోతే చుట్టుపక్కల తుమ్మ చెట్లు పెరిగిన కారణంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియ జేయడం,వారిని నివారించడానికి వెళ్ళినప్పుడు వారు స్థానికుల మీద మరియు ఇప్పుడు అభివృద్ధి పనులు చూస్తున్న సూపర్వైజర్ల మీద దాడి చేయ బోయినట్టు తెలిసింది. గతంలో కూడా ఈ అసాంఘిక కార్యక్రమాల గురించి, అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం గురించి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి నప్పటికీ ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్టు ఉందని అన్నారు.హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ ఎదురుగుండా ఉన్న రెడీ మిక్స్ ప్లాంట్ ను హైకోర్టు మూసి వేయమని ఒక నెలన్నర క్రితం తీర్పు ఇచ్చినప్పటికీ ఆ రెడీ మిక్స్ ప్లాంట్ ముందు ఉన్న రోడ్డును వారు ధ్వంసం చేసిన దానికి వారిపై మణికొండ మున్సిపాలిటీ వారు ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం ఆ రోడ్డును పునర్నిర్మించక పోవడం వారి పరిపాలన తీరును తెలియ జేస్తుందని అన్నారు.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ, అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడం రోడ్డును పునర్ నిర్మించాలని చెప్పి బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేశారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో
# ఎంతో మంది పేదలకు లబ్ది

**-ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి**



బాధిత భర్త పర్వతాలు గారికి 2,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గ భవానినగర్ కు చెందిన విజయ గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

## షాద్ నగర్ శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలికి
# 215 గజాల ప్లాటు దానం..

**దాతలు:ఎల్మూర్తి నారాయణ వారి కుమారుడు ఎల్మూర్తి శ్రీనివాస్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ లోని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలికి భవిష్యత్తులో భవన నిర్మాణం కోసం అత్యంత విలువైన దానం రూపంలో ఒక గొప్ప సంఘటన చోటు చేసుకుంది.శ్రీ ఎల్మూర్తి నారాయణ వరలక్ష్మి దంపతులు అలాగే వారి కుమారులు శ్రీనివాస్ శ్రీవాణి,రామక్రిష్ణ రాజ్యలక్ష్మి,పరమ దాతృత్వ గుణంతో మండలికి 215 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా దానం చేశారు.ఈ విశేష సత్కార్యాన్ని గుర్తించి పారాయణ మండలి అధ్యక్షులు స్వరాజ్ బాబువారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇది కేవలం స్థలం దానం కాదు.ఇది భక్తికి,సమాజానికి సేవ చేసే ఆలయ నిర్మాణానికి అడుగుజాడ" అని స్వరాజ్ బాబు పేర్కొన్నారు.
ఆ భగవంతుడు ఈ దాత కుటుంబానికి ఆయురారోగ్యాలు, సౌఖ్యాలు ప్రసాదించాలని మనసారా ఆకాంక్షిస్తూ, ఇంకా అనేక మంది భక్తులు ఈ పుణ్య కార్యానికి భావన ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.ఇందుకు ఎల్మూర్తి నారాయణ కుటుంబసభ్యులకు పారాయణ అధ్యక్షులు స్వరాజ్ బాబు మరియు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వైద్యుడు భగవంతుడితో సమానం..

**ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం చేసిన బక్కని నరసింహులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సమాజంలో వైద్యులు భగవంతుడితో సమానమని ప్రాణం పోసేది దేవుడైతే దానిని ఆపత్కాలంలో రక్షించేవాడు కూడా దేవుడితో సమానమేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. ఉత్తమ డాక్టర్ గా ఇటీవల అవార్డు అందుకున్న డాక్టర్ మిర్యాల వెంకట రమణను మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములు, పరిగి నియోజక వర్గ టిడిపి అధ్యక్షులు చంద్రయ్య,వీరేందర్ రెడ్డి,ఒగ్గు కిషోర్, కృష్ణయ్య తదితరులు కలిసి శాలువాతో సన్మానించారు.చేసిన సేవలను గుర్తించి పురస్కారాలు అందజేయడం వల్ల మరింత ప్రోత్సాహంతో తమ రంగంలో తాము సేవలు అందించవచ్చని సూచించారు.అవార్డు గ్రహీతగా ఇలాంటివి మరెన్నో విజయాలు వరించాలని అభినందిస్తూ ఆశీర్వదించారు.

## షాద్ న గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన చేగురు గ్రామ ప్రజలు..

**నూతన గ్రామపంచాయతీ భవనానికి భారీ నిధులు మంజూరు...**
**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు..**



**ప్రజావినికిడి,(నందిగామ):**మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అలాగే గ్రామ ప్రజలతో కలిసి పాత భవనాన్ని పరిశీలించారు.గ్రామ ప్రజల మేరకు వెంటనే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుంచి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. చేగూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకల శ్రీశైలం ఆవుల శివశంకర్,పబ్బే శ్రీశైలం,రవితేజ,భాస్కర్ గౌడ్,డీలర్ శ్రీనివాస్,ఎంపీ రాజు గౌడ్,పబ్బే నరేందర్,మల్లపురం యాదయ్య,ఎల్లికట్టె కృష్ణయ్య,ఎంపీ గిరి గౌడ్,నర్సింగ్ రావు,మంగలి శ్రీను,గిరి,కొత్తూరు రాజు,దొర కృష్ణ,పబ్బే నరేందర్, రమేష్,ఏసుఫ్,ప్రవీణ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి,ఉపాధ్యక్షులు మంగలి మహేష్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జానంపేట శ్రీ భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

**దేవాలయ ప్రారంభోత్సవ మొదటి మంగళవారం సందర్భంగా పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్..**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,బీఆర్ఎస్ నాయకులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జానంపేట శ్రీ భవాని మాత దేవాలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం ప్రారంభోత్సవ అనంతరం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. శ్రీ భవాని మాత అమ్మవారిని శక్తి స్వరూపిణిగా, లక్ష్మీదేవిగా ఆరాధించడం మన హిందూ సంప్రదాయమని, గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల ప్రజలు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీ అని అభిప్రాయపడ్డారు. మనశ్శాంతి కోసం మన ఇష్ట దైవాన్ని నిత్యం పూజించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,బీఆర్ఎస్ నాయకులు బచ్చలి నరసింహా,సుజీవన్, పిల్లి శేఖర్,జూపల్లి శంకర్,చెట్ల నరసింహా, నంద కిషోర్, నందిగామ శ్రీనివాస్, చెట్ల జంగయ్య, నరసింహా,భువనేశ్వర్ రెడ్డి,గుండు అశోక్, కొండ మల్లేష్,మంగ శ్రీశైలం,చెర్క శివ, పిట్టల మల్లేష్,రాజు తదితరులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవము..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దేవాలయంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవమును నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కట్ట ప్రవీణ్ దంపతులచే ఆలయ అర్చకులు రాఘవేంద్రచారుల బృందం కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగ జరిపించారు. ఉదయం దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు వ కళ్యాణ అనంతరం మధ్యాహ్నం 12:30 కు మహా మంగళహారతి తదుపరి తీర్థప్రసాదాలు తదుపరి అన్న ప్రసాద వితరణ కొనసాగింది పట్టణంలో భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కొనసాగించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

**పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం..**

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 17,** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ లోని 25 వార్డులో రూ 11 కోట్లతో సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను నూతన బి టి రోడ్డు పనులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ అమలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.



# మైలర్ దేవ్ పల్లి సమస్యలపై ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి కి వినతి పత్రం

**అందజేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్..**

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జూన్ 17**

,మైలర్ దేవ్ పల్లి డివిజన్ ప్రధానమైన సమస్యలమీద మహాత్మా జ్యోతిరావు పూలే భవనం (ప్రగతిభవన్)లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రధాన సమస్యలపైన వినతి పత్రం ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కి జి. చిన్నారెడ్డి కి అందజేయడం జరిగింది,గ్రేటర్ కార్పొరేషన్ లోనే అతిపెద్ద డివిజన్ అయిన మైలర్ దేవ్ పల్లి(59)వ డివిజన్ లో ప్రస్తుతప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సమస్యలు గాలికి వదిలి వారి స్వలాభ పనులకోసం ప్రజల మౌలిక సదుపాయాలను పట్టించుకోకుండా ఉన్నారు.ప్రధానంగా గత ప్రభుత్వములో అమలు జరిగి మధ్యంతరంగా నిలిచి పోయిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్ని పూర్తిచేయట కోసం, అనేక బస్తీలల్లో ప్రధాన రోడ్లకు అడ్డుగా ఉన్న



ట్రాన్స్ఫార్మర్స్ విద్యుత్ స్తంబాలు అడ్డుదిడ్డంగా ఉన్నవాటిని సరైన స్థలములో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయుట కొరకు, అలాగే ప్రతీ బస్తీలల్లో చెత్త తొలగింపు పక్రియ,డ్రైనేజ్ వ్యవస్థను కూడా ఆధునికరించి మూతలు లేని మనువల్స్ ని మరమ్మత్తులు త్వరగా చేపట్టే విధంగా, బస్తీలల్లో



మురుగు ప్రవహించకుండా జి.హెచ్.ఎమ్.సి అధికారులను అలాగే వాటర్అండ్ సివేరేజ్ బోర్డుకి ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ తో పాటు ఎడ్లపాడు సూర్యం, భాస్కర్,అశోక్ కుమార్,మల్లేష్,జి రాజు,ప్రవీణ్,రాము, ఉప్పల్ శ్రీను,భగవాన్ దాస్,సునీల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి రైల్వే గేట్ రహదారి మూసివేత తో స్ధానిక ప్రజల ఇబ్బందులు..

**రైల్వే నిలయం లో డీజీఏం ఉదయ్ నాథ్ ని కలిసి వినతి పత్రం అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి..**

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి రైల్వే గేట్ రహదారి మూసివేసి గోడ నిర్మించడం వల్ల డివిజన్ లోని చాలా కాలనీల ప్రజలు ఈ సమస్య వల్ల పడుతున్న ఇబ్బందులను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్లోని ముఖ్య నాయకుల తో కలిసి ఏంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి విన్నపించడంతో స్పందించిన ఎంపి తన కార్యాలయం నుంచి రైల్వే అధికారికి విన్నప ప్రతి బాధిక సంబంధించిన వినతి పత్రాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి హైద్రాబాద్ సికింద్రాబాద్ లోని రైల్వే నిలయం లో డీజీఏం ఉదయ్ నాథ్ కోట్ల ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేస్తూ సమస్యను వివరిస్తూ గత 3 సంవత్సరాల క్రింద శివరాం పల్లి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్నటువంటి రోడ్ మెయింటెనెన్స్ వర్క్ పేరు చెప్పి, క్లోజ్ చేశార అని ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదు,రోడ్ కి అడ్డంగా గోడ నిర్మించారు,ఈ రోడ్ 40 సంవత్సరాలు గా మా డివిజన్లోని చాలా కాలనీ వాసూలు ఇది ముఖ్యమైన రహదారిగా



వాడుతున్నారు,ఇది ఆరంఘర్ రైల్వే అండర్ పాస్ కంటే ముందు నుంచి వాడుతున్నటువంటి పురాతన రోడ్ ఇది బంధు చేయడం వల్ల చుట్టూ పక్కల ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బందులు, స్కూల్,కాలేజి లకు వెళ్ళే విద్యార్థులు కు చాలా ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా విద్యార్థుల అత్యవసర సేవలకు,రోజువారి రవాణాకు చాలా ముఖ్యమైనదని తెలియజేయడం జరిగింది.గోడ నిర్మించడం కారణంగా మార్గము మూసి వేయబడటం వలన నివాసితులు దాదాపు 5 నుంచి 6 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తుంది.దీనివల్ల నా ముఖ్యంగా 108 అంబులెన్స్,సేవలు మరియు ఆసుపత్రులకు



చేరుకోవడంలో గణనీయమైన అసౌకర్యం, జాప్యం ఏర్పడిందని వివరించడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన డీజీఏం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సాదిస్తానని దీనికి సంబంధించిన కింది స్థాయి అధికారులతో పూర్తి సమాచారం తీసుకొని సమస్య తీరే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్,పలు బస్తీలో నుంచి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# హైదరాబాద్ విమానాశ్రయం నుండి ఆఫ్రికాకు నేరుగా విమాన సేవలు

**ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ హైదరాబాద్ నుంచి అడ్డిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలు..**






**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 17,**

జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (గాయల్ ) హైదరాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (రాజీయా ) నుండి ఆఫ్రికా ఖండానికి నేరుగా విమాన సేవలు ప్రారంభిస్తూ,దేశీయ అంతర్జాతీయ విమాన సేవల విస్తరణలో మరో కీలక ఘట్టాన్ని ప్రారంభించింది.అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న మెట్రో విమానాశ్రయాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలుస్తుండగా, ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాలోని బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు నేరుగా ప్రారంభమైన ఈ సర్వీసు,2025 జూన్ 17న ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాయల్ సీనియర్ అధికారులతో పాటు, ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.ఈ సేవలను ఆఫ్రికాలో అతిపెద్ద,అత్యంత విశ్వసనీయమైన విమానయాన సంస్థ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది.ఇది హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వాణిజ్యం, పర్యాటకం మరియు ప్రజల మధ్య సంబంధాల కేంద్రంగా మారుస్తుంది.దక్షిణ భారతదేశం అలాగే ఆఫ్రికా ఖండం మధ్య కీలకమైన గాలి మార్గంగా ఈ నూతన రూట్ వ్యవహరిస్తోంది. విమాన సర్వీసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.విమానం మార్గం బయలుదేరు సమయం (స్థానిక కాలమానం) రాక సమయం (స్థానిక కాలమానం) కార్యకలాప దినాలు

ఈ టి -682 అడ్డిస్ అబాబా హైదరాబాద్ 16:30 01:00 (తరువాతి రోజు) సోమ,బుధ,శుక్ర

ఈ టి -683 హైదరాబాద్ అడ్డిస్ అబాబా 02:00 05:55 (తరువాతి రోజు) మంగళ,గురు, శని



ప్రతి వారం మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసు సుమారు 6 గంటల 25 నిమిషాల ప్రయాణాన్ని సులభంగా అందించనుంది. అడ్డిస్ అబాబా ఇథియోపియా రాజధాని ఆఫ్రికాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రంగా,అలాగే సాంస్కృతిక, చరిత్రపరమైన కేంద్రంగా గుర్తింపు పొందుతోంది.ఈ నేరుగా కనెక్షన్ ద్వారా వ్యాపార,విహార అదేవిధంగా వైద్య పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది.ఇది భారత్-ఆఫ్రికా దేశాల మధ్య వాణిజ్యం అలాగే పెట్టుబడులకు మార్గదర్శకంగా నిలవనుంది. భారతదేశం వైద్య పర్యాటనలో గ్లోబల్ హబ్‌గా నిలుస్తోంది. ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా,రువాండా, జాంబియా ,కేమరూన్, కెన్యా వంటి దేశాల నుండి అనేక మంది రోగులు అత్యాధునిక వైద్యం కోసం భారతదేశానికి వస్తున్నారు. కార్డియాలజీ, ఆంకాలజీ,ఆర్థోపెడిక్స్ అలాగే ఫెర్టిలిటీ తదితర రంగాలలో ఉన్న నిపుణుల సేవలు,తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్సలు,ఆంగ్ల భాష మాట్లాడే వైద్య బృందాలు భారత వైద్య రంగాన్ని విశ్వసనీయంగా మారుస్తున్నాయి.ఈ నూతన విమాన సర్వీసుతో వైద్య ప్రయాణాల వ్యవస్థ మరింత వేగవంతం అవుతుంది.వ్యాపార ప్రయాణికుల కొరకు ఇది ఆఫ్రికా ఖండంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వేగవంతమైన చేరువను కల్పిస్తుంది. పర్యాటకుల కొరకు ఇది ఇథియోపియా లోని విశేషమైన వారసత్వం,ప్రకృతి వైభవం అలాగే సంస్కృతిని అన్వేషించేందుకు అద్భుతమైన అవకాశం.ఈ సందర్భంలో గాయల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ, “ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల సేవలను హైదరాబాద్‌కు స్వాగతించడం మాకు గర్వకారణం. అడ్డిస్ అబాబాతో నేరుగా కొత్త మార్గాన్ని ప్రారంభించడం ద్వారా, హైదరాబాద్‌ను మరిన్ని అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలుపుతున్న మా కట్టుబాటును ఇది వెల్లడిస్తోంది.ఆఫ్రికా ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్. ఈ నూతన సేవ ద్వారానే వ్యాపారం, పర్యాటకం మరియు సాంస్కృతిక పరస్పర సంబంధాలు బలపడతాయి,” అని పేర్కొన్నారు. అడ్డిస్ అబాబా విమానాశ్రయం హైదరాబాద్ నుండి ప్రపంచంలోని 125కు పైగా అంతర్జాతీయ గమ్యస్థానాలకు కనెక్టివిటీ కల్పిస్తోంది. ఇది మార్గమధ్య కేంద్రంగా,అలాగే కార్గో గేట్‌వేగా కూడా కీలకంగా వ్యవహరిస్తోంది.గాయల్ తమ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, అంతర్జాతీయ విమాన రూట్లను విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తోంది.సమగ్రంగా నిర్మితమైన రాజీయా టెర్మినల్ దక్షిణాసియా, మిడిల్ ఈస్ట్ అదేవిధంగా యూరప్ మధ్య ప్రధాన హబ్‌గా పురోగమిస్తోంది.ఈ అభివృద్ధి రాజీయా ను గ్లోబల్ ప్రయాణికుల కొరకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా నిలపడానికి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి..

## ఆయా జిల్లా కలెక్టర్‌లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు.
కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య,సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ మంగళవారం సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు,బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై ఏడాదిన్నర అవుతుందని ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని





అన్నారు.ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు.

# జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ లు..పవన్ కుమార్..రాధా ధీరజ్ రెడ్డి..

**ప్రజావినికిడి,(కొత్తపేట):**
కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అలాగే ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి మంగళవారం రోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఎల్బీనగర్ నుంచి అల్కాపురి జంక్షన్ వరకు వేస్తున్నటువంటి స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లను నాగోల్ మూసి లోకి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం జోనల్ కమిషనర్ 25 కోట్ల రూపాయల అంచనతో మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు కోరడంతో వారు వెంటనే స్పందించి శాంక్షన్ చేయడం జరిగింది. అలాగే పైపు లైన్ పనులు త్వరగ పూర్తి చేయిస్తామని కార్పొరేటర్లకు తెలియజేయడం జరిగింది. గాయత్రి పురం నుంచి శ్రీ రామలింగేశ్వర



కాలనీ వరకు స్ట్రాం వాటర్ బాక్స్ డ్రైనేజ్ కొరకు 6 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించడం జరిగింది.దానికి జోనల్ కమిషనర్ మరల టెండర్ వేయించడం జరిగిందనీ తెలియజేశారు. అనంతరం కొత్తపేట కార్పొరేటర్ కొత్తపేట డివిజన్ పరిధిలో సమస్యలపై వివరించి వినతి పత్రాన్ని అందజేసారు, న్యూమారుతి నగర్, ఓల్డ్ మారుతి నగర్, కొత్తపేట విలేజ్, బృందావన్ కాలనీలో రోడ్లన్నీ పడిపోయాయని నూతన సీసీ రోడ్డులను మంజూరు చేయాలని కోరారు. కొత్తపేట డివిజన్లో నూతనంగా 23 ఐమాక్స్ లైట్లు మంజూరు చేయాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరగా మంగళవారం రోజు నూతన ఐమాక్స్ లైట్లు మంజూరు చేయడం జరిగింది.త్వరలోనే ఐమాక్స్ లైట్లను కాలనీలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# పెద్ద చెరువు అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**ప్రజావినికిడి,(మీర్పేట్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ పెద్ద చెరువును మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమీక్షించారు.
చెరువును మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడి సమస్యలను నేరుగా గుర్తించారు.బతుకమ్మ ఘాట్,వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్స్,వాలీబాల్ కోర్ట్,క్రికెట్ గ్రౌండ్, చెరువు అందచందాల కోసం చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు.
చెరువుకు ఆనుకొని ఉన్న వైకుంఠధామాల పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, ప్రజలకు మరింత



మెరుగైన సదుపాయాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమెతోపాటు మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్,డీ.ఈ. వెంకన్న,ఏఈ తదితర అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్



రెడ్డి, రాజ్ కుమార్,రామిడి రామిరెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,దీప్లాల్ చౌహాన్,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మదారి రమేష్,సిద్దల అంజయ్య,పల్లె జంగయ్య,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి,మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, విజయలక్ష్మి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

**జయశంకర్ భూపాలపల్లి,/జూన్ 17 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం



ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

# పండగ వాతావరణంల అభివృద్ధి పనులు

## - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి,(శంషాబాద్):**శంషాబాద్ మున్సిపాలిటీ లోని 25 వార్డులో రూ 11 కోట్లతో సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను అలాగే నూతన బి టి రోడ్డు పనులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ అమలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్..

## విద్యా అధికారి కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు..



**ప్రజావినికిడి,(జిల్లేడు చౌదరి గూడ)**ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేస్తూన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై మంగళవారం జిల్లేడ్ చౌదరిగుడా మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈనెల 12 నుంచి పాఠశాలలు పున ప్రారంభం కావడం జరిగిందని,పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం,యూనిఫామ్, ఇవ్వడంతో పాటు మౌళిక వసతులైన మూత్రశాలలు,మరుగుదొడ్లు,ఉపాధ్యాయుల కొరత,బోధనేతర సిబ్బందిని నియమించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో రాహుల్,ఆకాష్ చౌహన్,శ్రీను,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ విజేతగా జ్ఞానేశ్వర్

## రన్నరప్‌గా నవీన్ సిద్ధం..

**ప్రజావినికిడి, (హైదరాబాద్) :**
గేమ్ ఎక్స్‌ట్రీమ్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ ర్యాకింగ్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన జి.జ్ఞానేశ్వర్ మొదటి స్థానం సాధించి విజేతగా నిలవగా, నవీన్ సిద్ధంకు రెండవ స్థానం లభించినట్లు తెలంగాణ టెన్‌పిన్ బౌలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో,రెండు గేమ్‌లు కలిపిన పిన్‌ఫాల్ ఆధారంగా 4వ సీడ్ జ్ఞానేశ్వర్, టాప్ సీడ్ నవీన్ సిద్ధంను 19 పిన్‌ల తేడాతో (357%-%338) ఓడించి తన తొలి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ముందుగా స్టెప్ ల్యాడర్ ఫైనల్స్‌లో రెండో మ్యాచ్‌లో జ్ఞానేశ్వర్ 2వ సీడ్ కొట్టి నరేష్‌పై 51 పిన్‌ల తేడాతో (366%-%315) విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నాడు. అదేవిధంగా మ్యాచ్ 1లో,3వ సీడ్ జి.లలిత్ కుమార్ 344%-%370 తేడాతో జ్ఞానేశ్వర్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు.ప్రత్యేక బహుమతుల్లో భాగంగా 6 గేమ్‌ల బ్లాక్‌లో అత్యధిక సగటు స్కోరులో నవీన్ సిద్ధం- 198.18 గేమ్‌లలో అత్యధిక సగటు స్కోరులో 186.17,అత్యుత్తమ ర్యాంక్ సాధించిన బౌలర్ (మహిళలు) విభాగంలో గొట్టే మమత నిలిచారని శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.



# ప్రధాని పిలుపుతో ఒక చెట్టు అమ్మ పేరుతో..

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు "ఒక చెట్టు అమ్మ పేరుతో" అనే కార్యక్రమాన్ని హిమాయత్‌నగర్ గాంధీ కుటీర్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక చెట్టు కొమ్మను నాటారు.ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ అధ్యక్షురాలు మాధవి, బూత్ అధ్యక్షుడు తుల్జారామ్, కేశబోయిన శ్రీధర్, కవిత,అర్జున్ సింగ్, కార్తిక్,సీతారాం, కుమార్ యాదవ్, నర్సింగ్ గౌడ్,రంజీత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికలు సిద్ధం చేయండి

అమరావతి,**జూన్ 17 ప్రజావినికిడి,**
గతానికంటే ఎక్కువగా ప్రణాళిక శాఖకు తాను ప్రాధాన్యమిస్తున్నట్టు చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి శాఖ మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళిక శాఖే బాధ్యత తీసుకోవాలన్నారు. రుణ భారం తగ్గించుకోవడం, సంక్షేమానికి వనరులు సమకూర్చుకోవడం వంటివి అత్యంత కీలక అంశాలని చంద్రబాబు వివరించారు. వనరుల సమీకరణలో రాష్ట్ర సొంత ఆదాయం, కేంద్రం నుంచి వచ్చే నిధులతో పాటు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు.
పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఏపీ బ్రాండ్ ప్రమోషన్ నిరంతరం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 25 కెబినెట్ సమావేశాలు, 6 ఎస్ఐబీపీ సమావేశాలు నిర్వహించి.. పెద్ద ఎత్తున పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడితో ఆగకుండా.. ఆ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చూస్తున్నామన్నారు.

**సాంకేతికతతో సమాచార విశ్లేషణ**

కచ్చితమైన ప్రణాళికలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం లెక్కల్లో జాతీయ స్థాయికి మించి ఏపీ పురోగతిని సాధించిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం 8.7 శాతం మేర పెరిగితే.. ఏపీ 11.89 శాతం మేర పురోగతి నమోదు చేసిందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన డేటా అనలిటిక్స్ కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండలాలతో పాటు గ్రామ స్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్ర స్థాయి నుంచి పోటీతత్వం పెరుగుతుందన్నారు. 2028-29 నాటికి 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అభివృద్ధి సూచికలే కీలకం**

నెలవారీ అభివృద్ధి సూచికల ద్వారా ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించుకునే అవకాశం ఉంటుందని



సీఎం చంద్రబాబు సూచించారు. దీని వల్ల ఎప్పుడైనా లోటుపాట్లు ఉంటే తక్షణం సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రిజర్వాయర్లు, నేలలో తేమ శాతం, భూగర్భ జలాల వివరాలు వంటివి నమోదు చేసి వివరాలు తీసుకునే బాధ్యతను ప్రణాళిక శాఖ తీసుకోవాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటల్లో గ్రాస్ వాల్యూ ఎడిషన్ తో పాటు సేవల రంగంలో పెట్టుబడులు పెరిగేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గించేందుకు ఎలాంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పీ-4లో బంగారు కుటుంబాలు-మార్గదర్శుల మధ్య సమన్వయం చేసుకునే ప్రక్రియను ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**మెరుగ్గా ప్రజాభిప్రాయ సేకరణ**

ప్రభుత్వ సేవలు, విభాగాల పనితీరు మీద నిరంతరం ప్రజాభిప్రాయం తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ప్రభుత్వానికి చేరేలా పీపుల్ పాజిటివ్ పర్సెప్షన్ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్, క్యూఆర్ కోడ్ విధానాల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న అభిప్రాయ సేకరణతోపాటు.. మరిన్ని భిన్నమైన మార్గాల ద్వారా కచ్చితమైన సమాచారం రాబట్టేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా ప్రణాళిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.!

చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి

## ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు

వాషింగ్టన**జూన్ 17 ప్రజావినికిడి,**
హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్‌ఎంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి



సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతుల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021-24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ఈనాటి ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యతకూ శ్వేతవర్గానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపు వచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా నిలువరించాల్సిందే.

# గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్

## కెసిఆర్,కెటిఆర్‌లు సిగ్గుతో తలదించుకోవాలి - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,**జూన్ 17 ప్రజావినికిడి,**
గత ప్రభుత్వం తమ ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు అనుమానం రావడంతోనే సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా ఆయన తన వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ మా ఫోన్లను ట్యాప్ చేశారు. రాజకీయ నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడం హేయమైన చర్య. ఈ చర్యకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి. రాజకీయాల్లో భారాస నేతలే ఉండాలనే దురుద్దేశంతో మా ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో కాంగ్రెస్ ఓడిపోవడానికి ఫోన్ల ట్యాపింగే కారణమని తెలుస్తోంది. రేవంత్ రెడ్డితో పాటు నా ఫోన్ కూడా ట్యాప్ చేసి మా కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇదే ఫిర్యాదును గతంలోనూ చేశాను. ఇవాళ వాస్తవాలు బయటకు వచ్చాయి. చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది ఫోన్లను ట్యాప్ చేశారు. 2022 నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయి. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల పేర్లు జాబితాలో ఉన్నాయని తెలిసిందన్నారు. 'కుంభం అనిల్ కుమార్ యాదవ్, గాలి అనిల్‌తోపాటు అనేకమంది ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటికి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే, నాడు ఏ రకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసి దుశ్చర్యకు పాల్పడ్డారో అర్థమవుతోంది. ప్రజాస్వామ్యంలో నిక్కచ్చిగా పనిచేయాల్సిన అధికారులు..



రాజకీయ నాయకులకు తలొగ్గి అడుగులకు మడుగులొత్తారు. ప్రైవసీ అనేది మా ప్రాథమిక హక్కు.. దానిని కాలరాశారు. పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పెట్టారు. నక్సలైట్లకు సానుభూతిపరులుగా ఉన్నారని మమ్మల్ని ట్యాప్ చేయడం సిగ్గుచేటు. కేటీఆర్ సిగ్గుతో తల దించుకోవాలి‘ ‘ఆనాడు మా ఫోన్లు ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేశారు. దానికి మీరు శిక్షార్హులు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే వీరికి శిక్ష పడాల్సిందే. ఇలాంటి దిగజారుడు పనికి ఒడిగట్టిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా శిక్ష పడాలి. సజావుగా విచారణ జరిపి... రాజకీయ నాయకులైనా, అధికారులైనా... బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం‘ అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో (ఖఠనీని। ఘజూతినిణ అజీబ।) సిట్ అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో బాధితుల నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే పక్రియను సిట్ మొదలుపెట్టింది. ఇప్పటికే కొంతమంది బాధితుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన సిట్.. తాజాగా ఈ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించి.. ఆయనకు సమాచారం అందించారు. ఇందులో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు మహేష్ కుమార్ చేరుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి నెలకొంది. సిట్ కార్యాలయానికి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని బయటకు పంపించి వేశారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కాగా.. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా వ్యవహరిస్తున్న మహేష్ కుమార్.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రణీత్ రావును అరెస్ట్ చేసి ఆయనకు సంబంధించి ఫోన్లను రికవరీ చేసిన సమయంలో అందులోని డేటాను విశ్లేషించగా.. మహేష్ కుమార్ గౌడ్‌కు చెందిన అంశాలు బయటపడ్డాయి. దీంతో ఆయన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మహేష్ కుమార్‌ను బాధితుడిగా భావించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని నిర్ణయించారు.

# సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు

## సమీక్షించిన సిఎం చంద్రబాబు



అమరావతి,: సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం యోచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సర్క్యులర్ ఎకానమీ పార్కులపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై సమీక్షలో చర్చించారు. అయితే 'మెటీరియల్ రీసైక్లింగ్‌కి అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమీ సృష్టించేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్థక శాఖలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

# ఇరాన్‌తో సంబంధాలు..ఇజ్రాయిల్‌కు మద్దతా

## కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు



విజయవాడ,::ఇరాన్‌తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయి.. కానీ, ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోందని, ఇదీ దారుణం అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన వివిధ అంశాలపై స్పందించారు.. పెహల్గామ్ లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించడానికి వారం రోజులు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి ధ్వసం చేసింది.. మరి, పాకిస్థాన్, ఇండియా మధ్య యుద్ధం ఆపింది నేనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నాడు.. దీంతో, కేంద్రం ఏదో దాస్తుంది అనే అనుమానం కలుగుతుందన్నారు.. ఇజ్రాయిల్, ఇరాక్ మధ్య యుద్ధాన్ని కూడా ఆపుతామంటూ ట్రంప్ ప్రకటించారని గుర్తుచేశారు.. ఇక, గతంతో ఇందిరా గాంధీ ఎమ్జ్గం÷న్సీని గుర్తు చేసుకోవాలి.. నాటి పరిస్థితికంటే మరింత దారుణమైన పరిస్థితులు ఇప్పుడు వచ్చాయని విమర్శించారు బీవీ రాఘవులు.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్న ఆయన.. ఇరాన్.. ఇజ్రాయిల్‌పై దాడి చేసింది.. ఈ యుద్ధం తీవ్రమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. యుద్ధం నుండి వెనక్కి తగ్గాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తీసుకుని రావాలని సూచించారు.. ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోంది.. ఇదీ దారుణం అన్నారు.. ఇరాన్ తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తుచేశారు.. ఇజ్రాయిల్ దాడిని భారత్ ఖండించాలి.. ఇప్పటికే 10శాతం క్రూడాయిల్ ధరలు పెరిగాయి.. భారత్ ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అయితే, అమెరికా చెప్పిన విధంగా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. పార్లమెంట్ సమావేశాలు వేసి ఈ అంశాలపై చర్చించాలి.. పార్లమెంట్ ముందు ప్రకటన చేయడం అంటే అది ప్రభుత్వ ప్రకటనగా భావిస్తాం.. పార్లమెంట్ మీద ఇంకా నమ్మకం పోలేదన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు కల్పిస్తున్న రక్షణ ఇదేనా

## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం
## ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు



అమరావతి:చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

------------

# అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

అమరావతి,:ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు.

# గంభీర్ ఆటగాళ్లను మేనేజ్‌చేయలేకపోతున్నాడు

## మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్దమైంది. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు కోచ్‌గా గంభీర్‌కు ఈ సిరీస్ పరీక్షగా నిలవనుంది. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినా.. టెస్ట్ క్రికెట్‌లో ఘోర పరాజయాలను చవిచూసింది.గంభీర్ పర్యవేక్షణలో బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ క్రమంలోనే గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి.తాజాగా గంభీర్ కోచింగ్ గురించి మాట్లాడిన టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదని, కానీ ఆటగాళ్లను సరిగ్గా మేనేజ్‌చేయలేకపోతున్నాడని, ఇదే అతని కోచింగ్‌లో లోపంగా మారిందన్నాడు. ఈ ఒక్క విషయాన్ని గంభీర్ సరిచేసుకోవాల్సిందన్నాడు.'వ్యూహాత్మకంగా గౌతమ్ గంభీర్ చాలా మంచి కోచ్. ఆటగాళ్లను మేనేజ్ చేసే విషయంపై అతను మరింత ఫోకస్ పెట్టాలి. కానీ అతని గురించి చెప్పాల్సిన విషయం ఏంటంటే.. తన ఆటగాళ్ల కోసం ఎదురు చూస్తాడు. అయితే కెప్టెన్‌గా దూకుడుగా ఉన్నట్లు కోచ్‌గా ఉంటానంటే కుదురదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. కోచ్‌గా విభిన్నమైన వ్యక్తులను నడిపించాల్సి ఉంటుంది. వారు మెరుగైన ప్రదర్శన చేస్తారని నమ్మి మైదానంలోకి పంపించాల్సి ఉంటుంది. కోచ్‌గా ఇది అతిపెద్ద సవాల్'అని కార్తీక్ అభిప్రాయపడ్డాడు.ఇప్పటికే జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయిస్తున్న గంభీర్.. సీనియర్ ఆటగాళ్లందర్నీ ఒక్కొక్కరిగా జట్టుకు దూరం చేస్తున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో అతను విజయాలు సాధించకపోతే ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.

# 5 బంతుల్లో 5 వికెట్లు..



## సత్తాచాటిన స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి మరోసారి వార్తల్లోకెక్కాడు. అయితే ఈసారి తన అద్భుత ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. అతడు 5 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోను లఖ్?నవూ ఓనర్ సంజీవ్ గొయెంకా సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఒక స్థానిక టీ20 లీగ్‌లో సోమవారం జరిగిన మ్యాచ్?లో స్పిన్నర్ దిగ్వేశ్ అదరగొట్టాడు. ఈ లెగ్‌స్పిన్నర్ వరుసగా 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దిగ్వేశ్ స్పిన్ మాయకు నలుగురు బ్యాటర్లు క్లీన్ బౌల్డ్ అవ్వగా, ఒక ప్లేయర్ ఎల్?బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్?లో నాలుగు ఓవర్ల తన స్పెల్?లో దిగ్వేశ్ 28 పరుగులిచ్చి మొత్తం 7 వికెట్లు నేలకూల్చాడు.దీంతో దిగ్వేశ్ సూపర్ పర్ఫార్మెన్స్?ను మెచ్చుకుంటూ లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా అతడి బౌలింగ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.'స్థానిక టీ20 లీగ్‌లో దిగ్వేశ్ 5 బంతుల్లో 5 వికెట్లు తీసిన వీడియో ఇది. అతడికి ఇలాంటి స్కిల్స్ ఉండడం వల్లే ఐపీఎల్- 18లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున సత్తా చాటి వెలుగులోకి వచ్చాడు' అని గొయెంక రాసుకొచ్చారు. 'దిగ్వేశ్ రాఠి 5 స్టార్స్' అని లఖ్?నవూ సూపర్ జెయింట్స్? సోషల్ మీడియా ఎక్స్?లో ట్వీట్ చేసింది. కాగా, ఇటీవల ముగిసిన ఐపీఎల్?లో దిగ్వేశ్ తన ప్రదర్శనతో కంటే వివాదాలతోనే ఎక్కువగా ఫేమస అయ్యాడు. వికెట్ పడగొట్టిన అనంతం అతడు చేసుకునే సిగ్నేచర్ సెలబ్రేషన్స్? కాంట్రవర్సీ అయ్యింది. దీంతో ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ అతడికి మూడుసార్లు ఫైన్ కూడా విధించింది. ఓవరాల్?గా ఈ సీజన్?లో దిగ్వేశ్ 13 మ్యాచ్?ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. 2024లో జరిగిన మెగావేలంలో లెగ్ స్పిన్నర్? దిగ్వేశ్?ను లఖ్?నవూ సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.

# ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-%ూా%, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-%ూా% ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు



బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం %ఖాాజు%లో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హౌవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి.

**భారత అండర్-19 జట్టు:**

ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డి.

**వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు**

థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హోమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

# అక్రమ బెట్టింగ్ యాప్ లపై ఈడీ విచారణ

## యాప్ లను ప్రోత్సహించారని క్రికెటర్ల పై దర్యాప్తు



భారతీయ మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా కష్టాల్లో పడినట్లు కనిపిస్తున్నారు. వారి పేర్లు చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంలో యువరాజ్, హర్భజన్, రైనా కాకుండా, బాలీవుడ్ నటులు సోనూ సూద్, ఊర్వశి రౌతేలా పేర్లు కూడా వచ్చాయి. ఈడీ ఈ విషయంలో అందరినీ ప్రశ్నిస్తోంది. ఈ విచారణ 1%ఇదీవ్% వంటి నిషేధిత ప్లాట్‌ఫారమ్‌ల ప్రచారానికి సంబంధించినది.ఈ ప్లాట్‌ఫారమ్‌లు ప్రకటనలు, తప్పుడు మార్గాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ భావిస్తోంది. 1%ఇఎవ్% వంటి ప్లాట్‌ఫారమ్‌లు సెలబ్రిటీలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ చెబుతోంది. నివేదికల ప్రకారం, ఈ ప్లాట్‌ఫారమ్‌లు 1%ఇఎవ్% వంటి పేర్లను ఉపయోగించి ప్రచారం చేస్తున్నాయని ఈడీ విచారణలో తేలింది. ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లు వెబ్ లింక్‌లు, %ు=% కోడ్‌ల ద్వారా వినియోగదారులను అసలైన చట్టవిరుద్ధమైన బెట్టింగ్ సైట్‌లకు పంపే పని చేస్తాయి. ఈడీ ప్రకారం, ఇది భారతీయ చట్టాలను నేరుగా ఉల్లంఘించడమే. ఈ ప్లాట్‌ఫారమ్‌లు తమను నైపుణ్యం ఆధారిత గేమ్‌లుగా చెప్పుకుంటాయని ఈడీ తెలిపింది. కానీ, ఇవి రిగ్డ్ అల్గారిథమ్‌ను ఉపయోగిస్తాయి. దీని కారణంగా ఇవి జూదం పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరగడం ఇదే మొదటిసారి కాదు. 2023-24లో ప్రసిద్ధ మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కుంభకోణం, ఇందులో చాలా మంది రాజకీయ నాయకుల పేర్లు వచ్చాయి. మాజీ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూషణ్ బఘేల్ పేరు కూడా ఇందులో ఉంది, ఈ కుంభకోణంలో లబ్ధి పొందారని ఆరోపించారు. బఘేల్ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా పేర్కొన్నారు. మహాదేవ్ ప్రమోటర్లు. ప్రస్తుతం దుబాయ్ నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్నారు, వారు ఆపరేషన్‌ను కొనసాగించడానికి అనేక ఫెయిర్‌ప్లే యాప్‌లను తయారు చేశారు. ఈడీ ప్రకారం మహాదేవ్ కేసులో చట్టవిరుద్ధమైన లాభం ?6,000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా.

# వైభవ్ ఫ్రెండ్ అయాన్ దుమ్మురేపాడు

ముజఫర్‌పూర్ (బిహార్): ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ స్ఫూర్తితో బిహార్‌కే చెందిన మరో చిచ్చరపిడుగు అయాన్ రాజ్ ట్రిపుల్ సెంచరీతో దుమ్మురేపాడు. డిస్ట్రిక్ క్రికెట్ మ్యాచ్‌లో సంస్కృతి క్రికెట్ అకాడమీ తరపున 13 ఏళ్ల అయాన్ కేవలం 134 బంతుల్లో 327 పరుగులు సాధించాడు. అందులో 22 సిక్సర్లు, 41 ఫోర్లు ఉన్నాయి. అయాన్, వైభవ్ మంచి స్నేహితులు. వీరిద్దరూ కలసి ప్రాక్టీస్ కూడా చేసేవారు. 'వైభవ్ ఎంతో ఎత్తుకు ఎదిగాడు. అతడి బాటలోనే నేనూ నడుస్తున్నాన'ని అయాన్ చెప్పాడు. రాజ్ తండ్రి కూడా క్రికెటర్ కావడం విశేషం





# మళ్లీ అగ్రపీఠంపై మంధాన

## ఆరేళ్ల తర్వాత టాప్‌లోకి

దుబాయ్: ఐసీసీ మహిళల వ్యక్తిగత వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన ఆరేళ్ల తర్వాత తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మంగళవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో స్మృతి 727 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఇటీవల ముగిసిన ముక్కోణపు సిరీసలో 52 సగటుతో 264 పరుగులు సాధించడంతో ఆమె ర్యాంక్ మెరుగుపడింది. బ్రంట్ (ఇంగ్లండ్), లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా) 2, 3 ర్యాంకుల్లో ఉన్నారు. బౌలర్ల జాబితాలో ఎకెల్‌స్టోన్ (ఇంగ్లండ్), గార్డ్‌నర్ (ఆస్ట్రేలియా), మేగాన్ (ఆస్ట్రేలియా), దీప్తి శర్మ (భారత్) తొలి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు.



# అందుకే కెప్టెన్సీ వద్దన్నా

లండన్: రోహిత్ శర్మ రిటైర్మెంట్‌తో భారత టెస్టు జట్టు పగ్గాలు వైస్‌కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రాకు అప్పగిస్తారని చాలామంది భావించారు. అయితే సెలెక్టర్లు మాత్రం అనూహ్యంగా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేశారు. దీంతో బుమ్రాను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదన్న చర్చ మొదలైంది. అయితే పనిఒత్తిడిని తగ్గించుకునేందుకే తాను ఆ బాధ్యతలను వద్దన్నట్టు బుమ్రా చెప్పాడు. 'రోహిత్, విరాట్‌ల రిటైర్మెంట్‌కు ముందే.. ఐపీఎల్ జరుగుతున్నప్పుడే నేను బీసీసీఐతో మాట్లాడా. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో నాపై ఉండే వర్క్‌లోడ్ గురించి వారితో చర్చించా. అలాగే నాకు చికిత్స చేస్తున్న వైద్యుల సలహాలు కూడా తీసుకున్నా. వాస్తవానికి బోర్డు నన్ను కెప్టెన్‌గా చేసేందుకు సిద్ధపడింది. కానీ నేను సిరీస్ మొత్తం ఆడలేను. అలాంటప్పుడు ఒకే సిరీస్‌కు ఇద్దరు కెప్టెన్లు ఉండడం సరికాదు. అందుకే నేనే స్వయంగా ఫోన్ చేసి నాయకత్వ బాధ్యతలు వద్దని చెప్పా. నాకు కెప్టెన్సీ కన్నా క్రికెట్టే ఎక్కువ. ఓ ఆటగాడిగా మరింత సేవ చేసేందుకు ప్రయత్నిస్తాను' అని ఓ ఇంటర్వ్యూలో బుమ్రా వివరించాడు.

# నన్ను ద్వేషించే వారికి కూడా కృతజ్ఞతలు : అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోల్స్ గురించి తాజాగా మనసు విప్పారు. తనను ద్వేషించిన వారికి సైతం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మలయాళంలో తాను నటిస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) చిత్ర ప్రచారంలో భాగంగా ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ థ్రిల్లర్ చిత్రంలో సురేశ్ గోపి కీలకపాత్ర పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటానని అనుపమ ధీమా వ్యక్తం చేశారు.తెలుగులో 'ప్రేమమ్', 'అ ఆ', 'శతమానం భవతి' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైనప్పటికీ, కెరీర్ తొలినాళ్లలో తనకు నటన రాదంటూ పలువురు తీవ్రంగా ట్రోల్ చేశారని అనుపమ గుర్తుచేసుకున్నారు. ఆ మాటలు మొదట్లో బాధపెట్టినా, అవే తనలో పట్టుదల పెంచాయని, నటిగా తనను తాను నిరూపించుకోవాలనే కసిని రగిలించాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో కెరీర్‌పరంగా, వ్యక్తిగతంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు.అయితే, ఈ విమర్శలే తనను తాను మెరుగుపరుచుకోవడానికి, మంచి కథలను ఎంచుకోవడంలో మరింత జాగ్రత్త వహించడానికి దోహదపడ్డాయని అనుపమ వివరించారు. విమర్శల ఫలితంగా తన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందని, ప్రేక్షకులను మెప్పించే బలమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని నిశ్చయించుకున్నానని చెప్పారు. ఈ క్రమంలోనే దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకముంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) వంటి అద్భుతమైన చిత్రంలో అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తనకు మద్దతుగా నిలిచినవారితో పాటు, తనను ద్వేషించిన వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి విమర్శలే తనను మరింత దృఢంగా తీర్చిదిద్దాయని అనుపమ వ్యాఖ్యానించారు.





# కర్ణాటకలో థగ్ లైఫ్ విడుదల చేయాల్సిందే..: సుప్రీంకోర్టు

కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో విడుదలకు లైన్ క్లియర్ అయింది. సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఉన్నందున, వివాదాలతో సంబంధం లేకుండా కర్ణాటకలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ రోజు స్పష్టం చేసింది. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కమల్ హాసన్ గతంలో కన్నడ భాషపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ("కన్నడ తమిళం నుండే పుట్టింది") వివాదాస్పదం కావడంతో, 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయనీయకుండా కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సినిమాను నిషేధించాలని హెచ్చరించింది. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు కర్ణాటకలో ప్రదర్శనకు నోచుకోలేదు.ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు భద్రత కల్పించడంలో విఫలమైనందుకు కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ) అనుమతి పొందిన సినిమాను విడుదల చేయాల్సిందే. చట్టబద్ధమైన పాలన ఇదే చెబుతోంది," అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని కర్ణాటక హైకోర్టు సూచించడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. "జూన్ 3న హైకోర్టు కమల్ హాసన్‌ను క్షమాపణ చెప్పమని కోరడం సరికాదు," అని పేర్కొంది.తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కన్నడ భాష పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని కమల్ హాసన్ చెబుతున్నప్పటికీ, క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. ఈ కేసును కర్ణాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసుకుంది. "రాష్ట్రాన్ని అల్లరి మూకలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి నియంత్రణలోకి వెళ్లనివ్వలేం" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గత విచారణలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# పూరి - విజయ్ సేతుపతి -సంయుక్త



యంగ్ హీరోయిన్ సంయుక్త మీనన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'పాప్‌కార్న్' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ కేరళ కుట్టి, తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంతో అడుగుపెట్టింది. ఆ తర్వాత 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో 'అఖండ-2', 'స్వయంభు' వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను అందుకుంది.ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఓ భారీ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ బృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్వయంగా సంయుక్తకు స్వాగతం పలుకుతూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఫొటోను పంచుకున్నారు. "ఆమె అడుగులో దయ, కళ్ళలో ఫైర్ ఉంది" అనే ఆసక్తికరమైన వ్యాఖ్యను ఆ పోస్ట్‌కు జోడించి, సినిమాపై అంచనాలను మరింత పెంచారు.పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, సినీ వర్గాల్లో దీనిపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్ చార్మీ కౌర్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు, విలక్షణ నటి రాధికా ఆప్టే కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. కాగా, ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మళ్లీ వస్తున్న 'హనుమాన్ జంక్షన్'



2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్, అద్భుతమైన హాస్యం మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ,వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడు ఈ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.

# యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమా ప్రారంభం





%కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ వంటి హిట్లతో హీరో సుహాస్ తనదైన ముద్ర వేశారు. ఆయన కొత్త చిత్రానికి డెబ్యు డైరెక్టర్ గోపి అచ్చర దర్శకత్వం వహిస్తున్నారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రం ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. రైటర్ పద్మభూషణ్ తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందించారు. ఈ చిత్రం పూజా కార్యక్రమంతో గ్రాండ్ గా ప్రారంభమైంది. చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకుడు నాగ్ అశ్విన్, హీరో సత్యదేవ్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు.ముహూర్తం షాట్ కు సత్యదేవ్ కెమెరా స్విచ్చా న్ చేయగా, నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ క్యారెక్టర్ పోషించనున్నారు. గతంలో ఆయనతో కలిసి నటించిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ ఫేం శివాని నగరం ఈ చిత్రంలో హీరోయి న్‌గా నటిస్తున్నారు. నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల నుంచి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది.

# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?

పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తన్న %-%జననాయగన్%-% లో నటిస్తోంది.తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం %-%కాంచన 4%-% లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయిటన్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న కూలీలో స్పెషల్ అప్పిరియన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజనర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. %ూశ్రీంశీ =ముఃు% - పుష్పరాజ్ గా మహేష్.. నెట్టింట వైరల్ అవుతున్న వీడియో అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుందిఆచార్య తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ అమ్మడి ప్లానింగ్ తల్లకిందులైంది. అక్కడ సరైన సక్సెస్ లు పకడపోవడంతో వెంటనే కోలీవుడ్ వైపు టర్న్ తీసుకుంది. లక్కీగా ఆ సయంలో అవ కాశాలు రావడంతో చేతిలో ఈ మాత్రం సినిమాలతోనైనా బిజీగా ఉంది. లేదంటే పూజాహెగ్డే రిటైర్మెంట్ ప్రచారం తెరపైకి వచ్చేది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613